# మనిషి-పులి

డాక్టర్. ఎమ్. సుగుణరావు

నాగరికతకు దూరంగా, అమాయకంగా తమ బ్రతుకుల్ని ఈడుస్తున్న పల్లెవాసుల ఊరు అది. ప్రకృతిమాత ఒళ్ళో పసిపాపలాంటి ఆ ఊరికి ఆవలివైపున వుంది నది. ఆ నదికి చేరువుగా కొండ. దాన్ని దాటితే అడవి. అడవిలోకి గుంపులుగా వెళ్ళి కట్టెలు కొట్టుకొని రావడం, అడవికి సరిహద్దుగా వున్న తమ భూముల్లో పండించుకున్న కుంకుళ్ళు, చింతపండు పట్నానికి తీసుకెళ్ళి అమ్మి తమ అవసరాలకు సామాన్లు తెచ్చుకోవడం, రాత్రి కాగానే విప్పసారా త్రాగడం.



సంవత్సరానికోసారి అమ్మవారి జాతరలో ఊరంతా కలిసి మేకపోతునువేటేసి కడుపునిండా తిని, తాగి ఆనందపారవశ్యంతో నాట్యం చెయ్యడం ... ... ... ఇలా వారి జీవితం సాగిపోతోంది. సరిగ్గా మూడు రోజుల క్రితం జరిగిన సంఘటనతో అంతవరకూ ప్రశాంతంగా సాగుతున్న వారి జీవితంలో అలజడి చెలరేగింది. ఆ పల్లెటూరుకు సరైన రోడ్డు లేదు. ఐదు కిలోమీటర్లు నడిస్తే రోడ్డొస్తుంది. టౌనుకు వెళ్ళాల్సిన బస్సులు అక్కడే ఆగుతాయి. టౌనులోని విలాసవంతులు అప్పడప్పుడూ జీపుల్లో అడ్డదారిగుండా ఆ అడవిలోకి వేటాడడానికి వస్తారు. అలా వచ్చిన బృందం ఒక పులిని వేటాడబోయేసరికి అది స్వల్ప గాయాలతో తప్పించుకుంది. ఆ వేటగాళ్ళు భయపడి జీపుల్లో పలాయనం చిత్తగించేరు. వాళ్ళనించి తప్పించుకున్న పులి కోపావేశాలతో శివాలెత్తిపోయి ఆ పల్లె మీద పడేది. పొలంలో పనిచేసి అలసి నిద్రపోతున్న ఇద్దరు కుర్రాళ్ళను చీల్చి చెండాడింది. వారి తల, మొండెం తెల్లారేసరికి పొలం గట్టు మీద పడి వుండడంతో అందరికీ భయం పట్టుకొంది. రెండు రోజుల తేడాతో మరో ఇద్దరు మగాళ్ళు హతులయ్యారు. టౌను బాబుల వేట సరదా ఆ పేద ప్రజల బ్రతుకుల్ని బుగ్గిపాలు చేసింది. అంతే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కూర్చున్నారు ఇళ్ళల్లో. ఇల్లు దాటితేనేగాని పూట గడవని బ్రతుకులు. ఎంతకాలం తలుపులు మూసుకొని కూర్చుంటారు? ఒక రాత్రి ఊరి ప్రజలంతా సమావేశమయ్యారు. ఏదో ఒకటి చెయ్యకపోతే ఊరు వల్లకాడవుతుందని తీర్మానించేరు. ధైర్యంగా వున్న కుర్రవాళ్ళంతా ముందుకొచ్చేరు. వారందరిలో తెలివైన మల్లన్న అందరికీ నాయకత్వం వహించాడు. బాణాలు, బరిసెలతో పులిని చంపడానికి పథకం వేశాడు తన బృందంతో కలిసి.

పులి స్వైరవిహారం సంగతి పట్టణంలోని అటవీశాఖ వారికి తెలిసింది. ఆఫీసర్లు జీపులేసుకుని హడావుడిగా వచ్చారు. అడవి, కొండా అంతా గాలించేరు. పులిని చంపిన మొనగాడికి బహుమానం అనిప్రకటించేరు. ఆ ఊరి ప్రజలకు సహాయంగా రేంజరును కూడా పంపేరు. జీపులో వచ్చిన రేంజరు పొగరుగా వున్నాడు. మెడలో పులిగోరు, మూతి మీద వంపు తిరిగిన మీసం, వంటి మీద నల్లరంగు జర్కిన్, కాళ్ళకు పొడుగాటి బూట్లతో కనిపించేడు రేంజరు. బాణాలతో, బరిసెలతో కుర్రవాళ్ళను దండుగా తయారుచేసి పులితో పోరాటానికి సిద్ధపడుతున్న మల్లన్నను చూసి రేంజరు మాట కలిపేడు. జీపు వెనక సీట్లో మల్లన్నకు స్థానం లభించింది. రేంజరు, మల్లన్న జీపులో తిరిగేవారు రాత్రిళ్ళు పులిని వెదుకుతూ. రేంజరుకు అవసరమయినపుడల్లా మల్లన్న విప్పసారా సప్లయి చేసేవాడు

అప్పుడు ప్రారంభమయింది ఆ పల్లెవాసులకు మరో సమస్య. అది పులి నుంచి వచ్చింది కాదు. రేంజరు నుంచి వచ్చింది. "ఈడేటి మనిషి, ఈడు మనిషి కాదు, ఈడికి మనసూ లేదు. ఈడికన్నా ఆ పులే నయం" అనుకున్నారంతా! అతని స్నేహితులు వారానికి ఒకసారి ఆ అడవికొచ్చేవారు. రేంజరు అండతో అడవిలోని కుందేళ్ళనూ, పిట్టల్నీ వేటాడేవారు. మాంసం ఆ ఊళ్ళోనే కాల్చుకుని తిని, మిగిలింది పట్నం తీసుకుపోయేవారు. పల్లెవాసులు సంపాదించుకున్న జీడిగింజలూ, పట్టు తేనె, అమ్మవారి జాతర కోసం దాచుకున్న కోడిపుంజుల్నీ రేంజరు లాక్కునేవాడు. "పులిమాట దేవుడెరుగు. మన పాలిట ఈ మనిషి పుటక పుట్టిన పులి దాపరించినాదేటి దేవుడో!" అనే శోకం ఆ పల్లెలో

సర్వత్రా వినిపించసాగింది. రేంజరు సర్కారు మనిషని ఏమీ అనలేక ఊరుకొన్నారు. 'తమ నోటికాడ' కూడు లాక్కుంటున్నా తమ కర్మకు సరిపెట్టుకున్నారు. రేంజరు ఆగడాలు అంతటితో ఆగలేదు. కంటికి నదరుగా కనిపించిన అమ్మాయిల్ని తన డేరాలోకి లాక్కుపోయేవాడు. భయపెట్టో, డబ్బులు ఆశ చూపో వారిని లొంగదీసుకొని అనుభవించేవాడు. ఎదురుతిరగబోయినవాళ్ళను పోలీసు కేసు పెట్టి జైల్లో తోయిస్తానని బెదిరించేవాడు. మల్లన్నకు రేంజరంటే అసహ్యం వేసింది. రేంజరు పట్ల అంతర్గతంగా ద్వేషం వున్నా, తమ ప్రాణాల్ని పులిబారినించి రక్షించగలడనే నమ్మకంతో అతనితో స్నేహాన్ని కొనసాగిస్తూనే వుండిపోయాడు.

– ఒకరోజు ఉదయం మందు బాటిల్‌తో పిట్ట మాంసం ప్లేటులో వేసుకొని నది ఒడ్డున తిష్టవేశాడు రేంజరు. మల్లన్న చెల్లెలు కుండ నిండా నీళ్ళు నింపుకొని ఒంటరిగా వస్తోంది. "నల్లగా వున్నా శిల్పంలా వుంది సుమా" – అనుకున్నాడు. జాకెట్టు లేని ఆమె బుజాలు, తడిసిన అందాలు మరింత రెచ్చగొట్టాయి. సీసాలోని ద్రవం పూర్తయ్యేసరికి మనసు పట్టు తప్పింది. వడివడిగా అడుగులేస్తున్న ఆమె వెనక పిల్లిలా నడిచాడు. ఎవరూ లేరని తీర్మానించుకొని హఠాత్తుగా ఆమె మీద పడి నోరునొక్కి, చెట్టు చాటుకు ఎత్తుకెళ్ళేడు. ఆమె చాలా సేపు పెనుగులాడింది. ఏమీ చెయ్యొద్దని రెండు చేతులూ జోడించి ప్రార్థించింది. ఆమె నెత్తి మీది కుండ భళ్ళున పగిలింది. అతని పశు బలం ముందు ఆమె ఓడిపోయింది. తన కోర్కె చల్లారిన తర్వాత చల్లగా జారుకున్నాడు రేంజరు, స్పృహలో లేని ఆమెను అలాగే వదిలేసి. ఐదు నిమిషాల తర్వాత ఆమె భారంగా లేచింది.కళ్ళ నుంచి ఉబుకుతున్న కన్నీళ్ళను ఆపలేకపోయింది. జరిగింది తెలిస్తే తన అన్న ఉగ్రుడయితే ఏం జరుగుతుందో ఆమె ఊహించింది. "తన బతుకు ఎలాగూ కాలిపోయింది. అన్న నూరేళ్ళు బ్రతకాలి – అంతే ఆమె వడివడిగా నడిచింది. "గంగమ్మ తల్లీ ఈ శరీరాన్ని నీలో కలిపేసుకో తల్లీ" అంటూ నదిలోకి దూకేసింది.



* * *

ఉదయం జరిగిన ఆ సంఘటనను ఎవరూ చూడలేదు. ఆకాశం, భూమి, సూర్యుడు, ఆ అడవీ, కొండా తప్ప. తెల్లవారకముందే తేనె సీసాలు తీసుకొని పట్నం వెళ్ళిన మల్లన్న రాత్రికి తిరిగొచ్చేడు. చెల్లెలి కోసం పూసల దండలు, కాటుక బరిణె, నల్లగాజులు కొనుక్కొని ఉత్సాహంగా వచ్చేడు, అవన్నీ చూసి చెల్లెలు కళ్ళల్లో మెరిసే మెరుపును ఊహించుకుంటూ. తీరా ఇంటికొచ్చేసరికి గుడిసెలో దీపం కనిపించలేదు. చీకటిగా వుంది. తలుపు దగ్గరగా వేసి వుంది. గొల్లుమని కేకపెట్టేడు ఏడుస్తూ. ఊరు ఊరంతా లేచింది. రేంజరూ లేచాడు. అందరూ కాగడాలతో బయలుదేరేరు. చెల్లెలు పులివాత పడిందని భయం పట్టుకొంది మల్లన్నకు. రేంజరుతో సహా అందరూ వెదికేరు. కొండ, చెట్టు చేమా, నది ఒడ్డున చూసేసరికి ఉబ్బిపోయిన శవం! మల్లన్న చెల్లెలి శవం మీద పడి ఏడ్చాడు. తను బతకనని నదిలో దూకబోయాడు. అందరూ ఆపేశారు అతన్ని. నీళ్ళ కోసం వెళ్ళిన ఆమె నదిలో ఎలా పడిందో? అందరి ముఖాల్లోనూ ప్రశ్నార్థకమే. పులి తరుముకొచ్చి వుంటుందా లేదా పొరపాటున మంచినీళ్ళ కోసం నది మధ్యకు వెళ్ళి వుంటుందా?

రకరకాల ప్రశ్నలు. గతంలో నదిలో కొట్టుకుపోయిన వారితో పోల్చి చూసుకున్నారు. రేంజరు మల్లన్న బుజం తట్టి ఓదార్చేడు. కర్మకాండ అయిపోయిన తర్వాత ఆ రాత్రి మరి నిద్రపోలేదు మల్లన్న. కాగడాతో నదివైపు బయలుదేరేడు. గంటసేపు అంతా గాలించేడు. నదికి దిగువగా చెట్టు దగ్గర పగిలిపోయిన కుండ పెంకులు, కొద్ది దూరంలో సిగరెట్టు పెట్టె చాలా ఖరీదయింది! ఆ సిగరెట్లు ఎవరు కాలుస్తారో మల్లన్నకు అర్థం అయింది.

తన చెల్లెల్ని పొట్టన పెట్టుకున్నది ఏ పులో తెలిసిపోయింది. అతని రెండు చేతులూ బిగుసుకున్నాయి. ఆవేశాన్ని అతికష్టం మీద అణుచుకున్నాడు.

ఉదయం లేచిన తర్వాత ఊళ్ళోవాళ్ళు కొండ మీద కట్టెల కోసం వెళ్ళి పులి తిరుగుతోందని చెప్పారు. ఆ రోజురాత్రి రేంజరే స్వయంగా కబురు పంపించాడు మల్లన్నకు. బాణాలు, బరిసెలు తీసుకుని, కుండలో విప్పసారా నింపి బయలుదేరాడు మల్లన్న. రేంజరు జీపు



## చివరి ముద్దు

త్వరలో విడుదల కానున్న తొలి ముద్దు చిత్రంలో ఊటీలో పై కార్ వాటర్ ఫాల్స్ దగ్గర అద్భుతమైన లొకేషన్‌లో మూడు లక్షల రూపాయల వ్యయంతో చాలా రిస్క్ తీసుకొని ఓ సెట్ నిర్మించారు. ఈ సెట్‌లో ప్రశాంత్, దివ్య భారతిలపై ఒక పాట చిత్రీకరించారు. ఇందులో పాటలన్నీ హిట్ అవ్వాలనే తాపత్రయంతో ట్యూన్ చేశారు ఇళయరాజా.

– మానస

## సౌందర్య ఆఫర్లు

'గంధర్వ' కన్నడ చిత్రం ద్వారా చిత్రరంగ ప్రవేశం చేసిన సౌందర్య మంచి నటిగా గుర్తింపు పొందింది. సౌందర్య నాన్నగారు కె.ఎస్. సత్యన్నారాయణ ప్రముఖ కన్నడ రచయిత. తెలుగులో మనవరాలి పెళ్ళి–రాజేంద్రుడు గజేంద్రుడు సౌందర్యకు మంచి పేరు తెచ్చాయి. ఇప్పుడు తెలుగులో మంచి ఆఫర్లు వస్తున్నాయి.

– శ్వేత



నడిపిస్తున్నాడు. వెనక సీట్లో మల్లన్న కూర్చున్నాడు. నక్షత్రాల చీకటి ఛాయలో జీపు మెల్లగా కదులుతోంది. "వెన్నెల్లో వన విహారం బావుంది కదూ!" అన్నాడు రేంజరు మల్లన్న వంక తిరిగి. మల్లన్నకు ఆ వాక్యం అర్థంకాకపోయినా "ఔను బాబూ" అన్నాడు.

జీపును హఠాత్తుగా ఆపి తన కోటు జేబులోని క్వార్టరు బాటిలు ఎత్తిపట్టి తాగేశాడు. సిగరెట్టు తీసి వెలిగించబోయేటంతలో తను తీసుకొచ్చిన విప్పసారా అందించాడు. రేంజరుకు పట్టరాని సంతోషం వేసింది. మల్లన్నను కౌగలించుకున్నాడు. వెంటనే కుండంతా ఖాళీ చేశాడు. మరలా వారి ప్రస్థానం కొనసాగింది. రేంజరుతో పాటు జీపు కూడా ఊగుతోంది. జీపు అడవి దారి పట్టింది. సరిగ్గా అక్కడే ఆ చీకట్లో మెరుస్తున్న కళ్ళతో తాము వెతుకుతున్న పులి. ఆ జీపు ఫ్లడ్ లైట్ల వంకే నిశ్చలంగా చూస్తూ! రేంజరుకు నిషా తలకెక్కింది. జీపు దిగి "మల్లన్నా తుపాకీ అందుకోరా!" అన్నాడు. మల్లన్న తుపాకీతో, బాణాలతో, బరిసెతో జీపులోంచి దిగి మెరుపులా ఛరిగెత్తి చెట్టుచాటున దాక్కున్నాడు. "మల్లన్నా" అని అరిచిన రేంజరు కేక అడవి అంతా ప్రతిధ్వనించింది. పులి రెండడుగులు ముందుకేసింది. మత్తులో ఊగుతున్న రేంజరుకు కాళ్ళాడ లేదు. జీపులోకి ఎక్కబోయేడు. రెండు క్షణాల వ్యవధిలో పులి రేంజరు మీదకు దూకింది. ఆ తర్వాత బయటికొచ్చి జీవంలేని రేంజరును ఈడ్చుకుపోతున్న పులిని గురిచూసి కొట్టేడు బాణాలతో. ఒకటి గుండెలోకి, వేరొకటి కళ్ళలోకి, ఆ తర్వాత విసరిన బరిసెతో పులి నేలకొరిగింది.

ఆ ఊరి ప్రజల్ని గత కొద్ది రోజులుగా భయభ్రాంతుల్ని చేస్తున్న రెండు పులులు నిర్జీవంగా పడి వున్నాయి ఆ రాత్రంతా.

ఆ రోజు రాత్రి మల్లన్నతోపాటు ఊరి ప్రజలంతా హాయిగా నిద్రపోయారు తమను పీడించిన పులులు రెండూ పోయాయని. తాగిన మైకంలో పులి దగ్గరకెళ్ళేడు తుపాకీని జీపులో వదిలేసి. తన చావు తానే కొనితెచ్చుకున్నాడు రేంజరు అనుకున్నారు ఆ ఊరి ప్రజలు, అటవీ శాఖాధికారులు తర్వాతి రోజు పోస్టుమార్టం చేసిన డాక్టరు మాటలతో.

బాణాలతో ధైర్యంగా పులిని చంపినందుకు మల్లన్నను ప్రభుత్వం సత్కరించింది.

– పులిలాంటి క్రూరమృగాన్ని చంపినందుకు ప్రభుత్వం గుర్తించింది. అదే మనిషి పులిలా క్రూర రూపం దాల్చినందుకు ఆ మనిషిని పులికి ఆహారంగా వేసినందుకు ఎవరూ గుర్తించలేదు. గుర్తించినా ఏం చేస్తారు?

మనిషి పులిని చంపితే శూరత్వం అంటారు. అదే మనిషి పులి అవతారం ఎత్తితే వాడిని వేటాడితే అది క్రూరత్వం, అంతేనా? ■



"ఈరోజు కట్నం విషయం మాట్లాడటానికి మగపెళ్ళివారొస్తున్నారు"

"అయితే పక్కింటి పిన్నిగారిని పిలుస్తానండీ"

"ఆవిడెందుకే!"

"ఆవిడైతే బేరం బాగా చేస్తుందండీ"

– సీతారామిరెడ్డి, నాగినేనిప్రోలు




Supraja SI-1-89